
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 14 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 8



మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 30,కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 9, ఏఐఎఫ్‌బి 2, ఇతరులు 8 స్థానాలు గెలుచుకున్నారు.

# కమలం వికాసం

## 30 స్థానాల్లో బిజెపి గెలుపు
## ఫలించిన బండి సంజయ్ వ్యూహం
## కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ సరికొత్త రికార్డు

2

"మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కమలం వికసించింది. అంచనాలకు మించిన ఫలితాలను సాధిస్తూ కార్పొరేషన్‌పై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## మంత్రి శ్రీధర్ బాబు ఇలాకా
# మంథని మున్సిపాలిటీ హస్తగతం
### 11 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

8





# సుల్తానాబాద్ మున్సిపల్‌లో కాంగ్రెస్ ఘన విజయం

### 15 వార్డుల్లో 12 కైవసం
### ప్రత్యర్థులకు పరిమిత విజయాలు

7



# కమలం వికాసం

## 30 స్థానాల్లో బిజెపి గెలుపు .. ఫలించిన బండి సంజయ్ వ్యూహం
## కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ సరికొత్త రికార్డు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కమలం వికసించింది. అంచనాలకు మించిన ఫలితాలను సాధిస్తూ కార్పొరేషన్‌పై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 30,కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 9, ఏఐఎఫ్‌బి 2, ఇతరులు 8 స్థానాలు గెలుచుకున్నారు. గత ఎన్నికల్లో 13 స్థానాలకు పరిమితమైన కమలం ఈసారి రెట్టింపు కంటే ఎక్కువ స్థానాలు 30 స్థానాలు సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కరీంనగర్ లో బండి సంజయ్ ఒంటరిగా అన్ని డివిజన్ ల లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తూ అధికార పార్టీ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ల పై తన పదునైన విమర్శనస్త్రాలను సంధించారు. ఎన్నికల ప్రకటనకు ముందే బండి సంజయ్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. మండల, డివిజన్ స్థాయి నాయకులతో సమన్వయం పెంచుతూ బూత్ స్థాయి వ్యవస్థను బలోపేతం చేశారు. అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ చూపించి గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రచారం సమయంలో వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అనుసరించి వ్యూహాలను సవరించడం, స్థానిక సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకోవడం బీజేపీకి లాభించింది.మైనార్టీ ప్రభావం ఉన్న బల్దియాలో కమలం వికాసంమైనార్టీల ప్రభావం గణనీయంగా ఉన్న కరీంనగర్ బల్దియాలో బీజేపీ గెలవడం అసాధ్యమన్న అభిప్రాయాలను ఈ ఫలితాలు చెదరగొట్టాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించిన బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శించారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన విజయాన్ని కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ బండి సంజయ్ తన ప్రభావాన్ని మరోసారి చాటుకున్నారు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతూ "ఒంటి చేత్తో గెలిపించారు" అన్న భావనను బలపరిచారు.కేంద్ర నాయకత్వంతో అనుసంధానం, అభివృద్ధి హామీలు, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు---అన్ని కలిసి బీజేపీకి అనుకూల వాతావరణం సృష్టించాయి.కరీంనగర్ రాజకీయాల్లో ఈ ఫలితాలు కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. కరీంనగర్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైందనే చెప్పాలి.

## కరీంనగర్ కార్పొరేషన్‌పై
# కాషాయ జెండా ఎగరడం చారిత్రాత్మకం



- హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరేస్తాం
- బండి సంజయ్ ధీమా

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ విజయాన్ని మహాశక్తి అమ్మవారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.మొత్తం 66 డివిజన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని, ఇది ప్రజల ఆశీర్వాదం ఫలితమని సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి కుట్రలు పన్నినా ప్రజలు వాటిని తిరస్కరించారని విమర్శించారు. ఓటర్లను డబ్బులతో ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసంతో బీజేపీకి మద్దతిచ్చారని పేర్కొన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్‌తో చేతులు కలిపిందని, బీఆర్ఎస్‌తో సాన్నిహిత్యం కొనసాగించిందని ఆరోపించారు. గతంలో 7 స్థానాలు గెలిచిన ఎంఐఎంను ఈసారి 3 స్థానాలకు పరిమితం చేశామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని విభజించడం మజ్లిస్‌కు లాభం చేకూర్చేందుకేనని, అదే కాంగ్రెస్‌కు రాజకీయంగా ప్రతికూలమవుతుందని వ్యాఖ్యానించారు.

### హైదరాబాద్‌లోనూ కాషాయ జెండా

కరీంనగర్ ఫలితాలు స్ఫూర్తిగా తీసుకుని హైదరాబాద్ సహా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లలో కూడా బీజేపీ విజయం సాధిస్తుందని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. "ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు" అన్నారు.కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించిందని పేర్కొంటూ, అవినీతి లేకుండా పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. "ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తాం. కరీంనగర్ కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేస్తాం" అని స్పష్టం చేశారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకుని పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.



## మున్సిపల్ ఎన్నికల విజేతలు వీరే



### రాయికల్‌లో బీజేపీకి 5 స్థానాలు

**రాయికల్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ లో ఐదుగురు అభ్యర్థులు బీజేపీ పార్టీ తరఫున గెలుపొంది చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి. రాయికల్ మున్సిపల్ లో 1వ వార్డు నుంచి తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వ వార్డులో కట్కం రవీందర్ (బీఆర్ఎస్), 3వ వార్డులో భూక్య రమేష్ నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డులో తురగ సౌజన్య (బీఆర్ఎస్), 5వ వార్డులో కునారాపు మానస (బీజేపీ), 6వ వార్డులో వేముల మౌనిక (బీజేపీ), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బీఆర్ఎస్), 8వ వార్డులో పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరీ (స్వతంత్ర), 10వ వార్డు మచ్చ గంగాలక్ష్మీ (కాంగ్రెస్), 11వ వార్డు పుర్రె శ్రీధర్ (బీజేపీ), 12వ వార్డులో కల్లెడ చిన్న ధర్మపురి (బీజేపీ) గెలుపొందారు.

## 11 పోస్టల్ బ్యాలెట్లు రద్దు

**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మొత్తం 195 పోస్టల్ బ్యాలెట్లలో 11 ఓట్లు చెల్లనివిగా అధికారులు ప్రకటించారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రభుత్వ సిబ్బంది ఓటు హక్కు వినియో గిస్తారు. అయితే ఫారమ్‌లలో లోపాలు, సంతకాలు లేకపోవడం వంటి కారణా లతో ఓట్లు రద్దు కావడం చర్చకు దారితీసింది. ప్రభుత్వ ఉద్యోగుల ఓటు వృథా కావడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## బాల్య వివాహాల నిర్మూలనపై

# మహిళా సాధికారత బృందం అవగాహన



**బుగ్గారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం బృందం నిర్వహిస్తున్న బాల్యవిహావ్ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుగ్గారం మండలం యశాంత్ రావుపేట గ్రామ సభలో, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల దుష్పరిణామాలపై గ్రామస్థులు, విద్యార్థులకు విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం బృందం మాట్లాడుతూ లింగ సమానత్వం ప్రాముఖ్యత, లింగ వివక్షత నిర్మూలన అవసరాన్ని వివరించారు. మగ పిల్లలలో సమానత్వ భావన పెంపొందించాల్సిన బాధ్యత కుటుంబాలపై ఉందని పేర్కొన్నారు. మహిళల రక్షణకు అమల్లో ఉన్న చట్టల పై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య సమస్యలు, చదువులో ఒత్తిడిని అధిగమించే మార్గాలపై సూచనలు అందించారు. అదేవిధంగా భేటీ బచావో భేటీ పడవో పథకం లక్ష్యాలను వివరించి, ప్రతి బాలికను చదివించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆడపిల్లల ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను వివరించారు. మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు, కెరీర్‌లో ఎదగడానికి మార్గాలపై మార్గనిర్దేశం చేశారు. పిల్లల రక్షణ కోసం అమల్లో ఉన్న చట్టలను వివరించారు. సఖి కేంద్రం అందించే సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సఖి మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్లను తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, పాఠశాల హెడ్‌మాస్టర్, యాజమాన్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి బృందం శారద తదితరులు హాజరయ్యారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమశాఖ సమీకృత బాలికల వసతి గృహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ గదులను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బాధ్యులను ఆదేశించారు. అంతేకాకుండా హాస్టల్ అవసరాలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహానికి అవసరమైన సౌకర్యాలను సమకూర్చుతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం పక్కనే గల జడ్పీ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. పాఠశాల తరగతి గదులతోపాటు క్రీడామైదానాన్ని ఆయన పరిశీలించారు. క్రీడా మైదానం ముళ్ల చెట్లు, చెత్తా చెదారంతో పేరుకుపోయి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే చెట్ల పొదళ్లు, చెత్తాచెదారాన్ని జేసీబీతో తొలగించి శుభ్రం చేయిస్తానని చెప్పారు. అంతే కాకుండా అక్కడికక్కడే జేసీబీ యజమానికి ఫోన్ చేసి పనికి పురమాయించారు. అంతేకాకుండా మైదానాన్ని రన్నింగ్ ట్రాక్‌కు అనుగుణంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే వెంట మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కాంగ్రెస్ నేత ఐతం మహేశ్ తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** లిశివుడిని ఆరాధించిన వారికి కొలిచిన వారికి అన్ని రకాలుగా మేలు జరగడమే కాకుండా చేసేటు వంటి కార్యకలాపాలలో విజయం వరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు మహాశివరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ లోకానికి అధిపతి అయినటువంటి ఆ పరమశివుని ఆరాధిం చిన వారికి సకలశుభాలతో పాటు ఆయురా రోగ్యాలు తప్పనిసరిగా సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా తెలుస్తున్నదని వారు చెప్పారు. ఏమీ ఆశించని ఆ మహాదేవున్ని నిత్యం కొలిచిన వారికి ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా చేసేటటు వంటి ప్రతి కార్యంలో విజయం వరిస్తుందని అన్నారు. మన వేదాలలో శివరాత్రికి ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ రోజున జాగరణ చేసిన వారికి పుణ్యఫలాలు దక్కుతాయని వారు చెప్పారు. చాలా పవిత్రమైన పండుగ అయిన ఇది ఫాల్గుణ మాసంలో కృష్ణపక్ష చతుర్దశిని మహాశివరాత్రిగా జరుపుకుంటారని పరమ శివుడు లింగాకారంలో ఉద్భవించినటువంటి రోజు శివరాత్రిగా పిలుస్తారని ప్రధానంగా శివపార్వతుల వివాహ దినంగా సైతం దీన్ని పరిగణిస్తారని వారు చెప్పారు. భక్తుల రోజంతా ఉపవాసం ఉంటారని, రాత్రంతా జాగరణ చేస్తారని ఎన్నో రకాలు శివుని సంబందిం చినటువంటి పూజా కార్యక్రమాలు చేసి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు పొందుతారని వారు గుర్తు చేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి పళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా శివతాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివుని వైభవం ఆలోచింపజేసింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఘనవిజయం



**కోరుట్ల, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** కోరుట్ల పట్టణంలోని మున్సిపాలిటీ ఎలక్షన్లో 23 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన అభివృద్ధి వారి విజయానికి కారణమని అన్నారు. ఈ ఈ సందర్భంగా 23వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, 23 వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఎండపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మ తుల దృష్ట్యా రెండవ శనివారం రోజున గుల్లకోట పాత గూడూరు విద్యుత్ ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అలాగే ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడుతుందని, మండలంలోని గుల్లకోట చర్లపల్లి కొండాపూర్, పాతగూడూరు, సూరారం, రాజారాంపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ రాజారాంపల్లి సెక్షన్ ఏఈ సమ్మయ్య కోరారు.

## గంగాధరలో రోడ్డు ప్రమాదం




**గంగాధర, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** గంగాధర ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన లారీ, థార్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో థార్ కారు వెనుక డోర్ పూర్తిగా దెబ్బతిన్నది. కారులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి తల గాయం కావడంతో అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరు పక్షాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకౌన్సిలర్

**వేములవాడ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**



మున్సిపల్ ఎన్నికల్లో విజయడంకా మోగించిన కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంది. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ నరాల శేఖర్, ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష, శ్రీనివాస్, ఆలే(టైలర్) శ్రీనివాస్‌లు రాష్ట్రప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రజల మార్పు ఆకాంక్షకు, నిదర్శనమనివ్యాఖ్యానించారు. అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమల వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు తైక్వాండో బాలికల ఎంపిక



**కొనరావుపేట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తైక్వాండో బాలికలు ఎంపికైనట్లు కోచ్ మంగళగిరి శ్రీనివాస్,తెలిపారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో సీఎం కప్ పోటీలలో కొనరావుపేట మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పుట్ట శరణ్య,మోతె వైష్ణవి లు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో తైక్వాండో కోయర్గి లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈనెల 18,19 న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ శ్రీనివాస్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన బాలికలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి రాందాస్, హెచ్ఎం వినోద్ కుమార్, సర్పంచ్ స్వామి దాస్ లు అభినందించారు.

## రాచర్ల బొప్పాపూర్ పాఠశాల విహారయాత్ర

**ములుగు ఉద్యానవన యూనివర్సిటీని సందర్శించిన విద్యార్థులు**



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు విద్యార్థులు బొటానికల్ టూర్ లో భాగంగా ములుగు లోని వ్యవసాయ ఉద్యానవన శాఖను సందర్శించి వివిధ రకాల చెట్ల మొక్కల పరిరక్షణ ,నైపుణ్యాన్ని విజ్ఞానాన్ని అర్జించారని పాఠశాల జీవ రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు నాయిని భాస్కర్ రెడ్డి , భరత్ కుమార్ పద్మజ సంగీత గైడ్ పరిశీలించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాలతి తెలిపారు

## తాగునిటీ సదుపాయం లేక ప్రయాణికుల ఆవేదన



**శంకరపట్నం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం బస్టాండ్ లో త్రాగునీటి సదుపాయం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు బస్టాండ్ లోని వాటర్ ఫ్రిడ్జ్ ఖాళీగా ఉండటంతో దాహం తీర్చుకోలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని. ప్రయాణికులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# భారత కోకిల సరోజినీ నాయుడు



**వేములవాడ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, రాజకీయ నాయకురాలు, భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన సరోజిని నాయుడు 147 జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమ-రయోధురాలు, కవయిత్రి, రాజకీయ నాయకురాలు అని, భారత కోకిలగా ప్రసిద్ధి చెందారని, 1879 ఫిబ్రవరి 13న హైదరాబాదులో బెంగాలీ కుటుంబం లో జన్మించారని, తండ్రి అఘోరనాథ్ ఛటోపాధ్యాయ శాస్త్రవేత్త, తల్లి వరద సుందరి దేవి కవయిత్రి అని, చిన్నప్పటినుండి చదువులో రాణించిన ఆమె లండన్ కింగ్స్ కాలేజీ, కేంబ్రిడ్జి లో ఉన్నత విద్య అభ్యసించారని, కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పనిచేసిన తొలి భారతీయ మహిళ మరియు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళ గవర్నర్ గా చరిత్ర సృష్టించారని, గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని శాసనోల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమాల లో జైలుకు కూడా వెళ్లారని, ది గోల్డెన్ త్రెషోల్డ్ ,ది బ్రోకెన్ వింగ్స్, బర్డ్ ఆఫ్ టైం వంటి ఆంగ్ల రచనలతో గొప్ప కవయిత్రిగా గుర్తింపు పొందారని, దీనితో మహాత్మా గాంధీ ఆమెను 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అని పిలిచేవారని, 1905 లో బెంగాల్ విభజన తర్వాత స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించిన ఆమె 1925 కాన్పూర్ కాంగ్రెస్ సభకు అధ్యక్షత వహించారని, గాంధీతో కలిసి దండియాత్ర (ఉప్పు సత్యాగ్రహం)లో పాల్గొన్నారని, 1947లో స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత గవర్నరుగా నియమితుల య్యారని, 1949 మార్చి 2న లక్నోలో మరణించా రని, మహిళ సాధికారత, అభ్యుదయ భావాల కోసం కృషిచేసిన సరోజిని నాయుడు సేవలు చిరస్మరణీయమైనవని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతకు ఐదేళ్ల జైలు

**రూ. 10 వేల జరిమానా విధించిన కోర్టు**

**రామగుండం సీపీ అభినందనలు**

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన ఓ నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జిల్లా సెషన్స్ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. పెద్దపల్లి జిల్లా సెంటెనరీ కాలనీకి చెందిన మాలోత్ మణికాంత్ (27) గత కొంతకాలంగా ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నాడు. 2020 అక్టోబర్ 3న పన్నూర్ గ్రామ పరిసరాల్లోని జేఎన్‌టీయూ కళాశాల వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా, రామగిరి పోలీసులు తనిఖీలు నిర్వహించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 1.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. రామగిరి పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, కోర్టులో సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. సునీత, నిందితుడు మణికాంత్ దోషిగా తేలడంతో ఐదేళ్ల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారులు, కోర్టు లైజన్ అధికారి పి. కోటేశ్వరరావు (హెచ్‌సీ 2465), సీడీవో ఎస్.కే. షహాబాజ్ (పీసీ 4340)లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# జమ్మికుంటలో ఊహించని తీర్పు ఇచ్చిన ఓటర్లు

- హేమహేమీలకు తప్పని ఓటమి
- ఉత్కంఠ మధ్య ఫలితాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 30 వార్డుల గాను ఐదు కౌంటర్లను ఏర్పాటు చేసి, ఒక్కో కౌంటర్‌కు ఆరు వార్డుల చొప్పున లెక్కింపు చేపట్టారు. ప్రతి కౌంటర్‌లో ముగ్గురు అధికారులను నియమించి పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు వినియోగించిన 195 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్‌కు 66, బీఆర్ఎస్‌కు 63, బీజేపీకి 38, ఇతరులకు 16 ఓట్లు నమోదయ్యాయి. 11 ఓట్లు చెల్లనివిగా తిరస్కరించగా, ఒక ఓటు నోటా గా నమోదైంది.. మొత్తం 30 వార్డుల ఫలితాలలో బీఆర్ఎస్ 12 వార్డుల్లో విజయం సాధించి ఆధిక్యం ప్రదర్శించింది. కాంగ్రెస్ 10 వార్డుల్లో గెలిచి సమీప పోటీని ఇచ్చింది. బీజేపీ 4 వార్డులు దక్కించుకోగా, స్వతంత్ర అభ్యర్థులు 3 వార్డుల్లో విజయం సాధించారు. ఏఐఎఫ్‌బీ ఒక వార్డులో గెలుపొందింది. ఫలితాల నేపథ్యంలో పట్టణంలో రాజకీయంగా ఆసక్తి కర మైన పరిస్థితి నెలకొంది. స్పష్టమైన మెజారిటీ కోసం పార్టీల మధ్య చర్చలు, మద్దతులపై కసరత్తు ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి..

**జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు.**

1.పోలు దివ్య( బీఆర్ఎస్), 2.పోల్నేని శిల్ప (బీఆర్ఎస్), 3.కొలగాని రాజకుమారి (బీజేపీ) , 4.పోలినేని అజయ్ రావ్ (బీఆర్ఎస్), 5.యాట్ల సునీత ( కాంగ్రెస్), 6. శ్రీపతి స్వర్ణలత (కాంగ్రెస్), 7. ఫిరోజ్ ( స్వతంత్ర), 8. కొలుగూరి సురేష్ ( (బీఆర్ఎస్), 9.పొనగంటి రాము(బీఆర్ఎస్), 10.తూర్పాటి చందన (బీఆర్ఎస్), 11.పొనగంటి విష్ణువర్ధన్ ( కాంగ్రెస్) , 12.చుంచు రమాదేవి (బీఆర్ఎస్), 13.ఎగిత సునీత (కాంగ్రెస్), 14. మైస శిరీష (బీఆర్ఎస్), 15. పాతకాల మౌనిక (కాంగ్రెస్), 16 కొలుగురి సూరంజన్ (బీఆర్ఎస్), 17.బత్తుల లక్ష్మయ్య (ఏఐఎఫ్‌బి), 18.కుతాడి తిరుపతి (కాంగ్రెస్), 19.ముంతాజ్ అలీ మహ్మద్ (బీఆర్ఎస్), 20.గుర్రం కావ్య (బీజేపీ), 21.చింతల శ్రీనివాస్ (బీఆర్ఎస్), 22.మంద రాధ (బీఆర్ఎస్), 23.మొలుగు దిలీప్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), 24.మొలుగు ప్రణీత (స్వతంత్ర అభ్యర్థి), 25.బచ్చు మాధవి (బీఆర్ఎస్), 26.దొడ్డి కోమల (కాంగ్రెస్), 27.శీలం శ్రీనివాస్ (బీజేపీ), 28.ఒగ్గు రమేష్ (కాంగ్రెస్), 29.మాచర్ల రాజు (కాంగ్రెస్), 30.చందా రాజు (కాంగ్రెస్)

# డబ్బు రాజకీయాలదే పైచేయి..

- సేవకు అందని గుర్తింపు !
- డా, దుర్గం నగేష్ పోటీతో మారిన సమీకరణాలు
- హడలెత్తిన ప్రధాన పార్టీలు



**ఎన్టీపీసీ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అంటే సిద్ధాంతాల పోరాటం కావాలి.. కానీ నేటి రాజకీయాలు కేవలం ధన ప్రవాహం చుట్టూనే తిరుగుతున్నాయని ఇటీవలి పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా కార్పొరేటర్ అభ్యర్థిగా దుర్గం నగేష్ బరిలో నిలవడం స్థానిక రాజకీయాల్లో పెను సంచలనానికి దారి తీసింది. ఆయన రాకతో అప్పటివరకు ధీమాగా ఉన్న ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పట్టాయి.

**డా, నగేష్ రాక.. ప్రజలకు కలిగిన లాభం**
డా, దుర్గం నగేష్ పోటీలో ఉండటంతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పార్టీలు తమ గెలుపుపై ఆందోళన చెందాయి. సాధారణంగా ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులు, ఈసారి నగేష్ ఇస్తున్న గట్టి పోటీని తట్టుకోవడానికి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఫలితంగా, క్షేత్రస్థాయిలో ప్రజలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ పార్టీల నుండి “అవసరమైన” సహాయ సహకారాలు అందాయి. ఆయన పోటీ వల్లనే ప్రధాన పార్టీలు దిగివచ్చి ప్రజల వద్దకు వెళ్లాల్సి వచ్చిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**ఓటమి భయంతో పంపకాలు!**
డా,నగేష్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల్లో ఓటమి భయం పట్టుకుంది. ఈ భయంతోనే ఓట్లను చీల్చుకోకుండా ఉండేందుకు, ప్రత్యర్థులు భారీగా డబ్బును కుమ్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గెలుపు కోసం సిద్ధాంతాలను పక్కన పెట్టి, కేవలం ధన బలాన్నే నమ్ముకుని పంపకాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. నగేష్ వేసిన ప్రతి అడుగు ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను తలకిందులు చేసింది.

**వచ్చే ఎన్నికలకు గట్టి హెచ్చరిక**
ఈ ఎన్నికల ఫలితం ఎలా ఉన్నా, డా,దుర్గం నగేష్ సృష్టించిన ఇంపాక్ట్ మాత్రం సామాన్యమైనది కాదు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ పోటీకి రావాలంటేనే ప్రత్యర్థులకు వెన్నులో వణుకు పుట్టేలా ఆయన తనదైన ముద్ర వేశారు. సామాన్య కార్యకర్త సైతం గట్టిగా నిలబడితే వ్యవస్థను ఎలా కదిలించవచ్చో ఆయన నిరూపించారు. రాజకీయాల్లో సేవ కంటే డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నారా? అనే ప్రశ్న ఈ



తీర్పుతో ఉత్పన్నమవుతోంది. సేవ చేసే మనసున్న నాయకుల కంటే, డబ్బు ఖర్చు చేసే వారికే ప్రజలు పట్టం కడుతున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా, ఈ ఎన్నికల్లో డా, దుర్గం నగేష్ ఒక పోరాట పటిమను చూపి, ప్రధాన పార్టీలకు సవాల్‌గా నిలిచారు.

# వైస్ చైర్మన్ రేస్ లో బింగి రాంబాబు

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
సిరిసిల్ల పట్టణంలో తొలి బోనీ కొట్టి తెలంగాణలోనే అత్యధిక మెజార్టీ సాధించి బింగి రాంబాబువైస్ చైర్మన్ రేసులో ఉన్నట్టు సమాచారం బింగి రాంబాబు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తొలి బోని కొట్టి అత్యధిక మెజార్టీతో గెలువపొందిన బింగిరాంబాబు వైస్ చైర్మన్ రేస్ లో ఉన్నట్టు తాజా సమాచారం ఇంత భారీ మెజార్టీని కట్టబెట్టిన, ప్రజలు దృష్టిలో మంచి పేరున్నటువంటి సేవకుడు అనతి కాలంలోనే మచి నాయకుడిగా ఎదిగిన బింగి రాంబాబుకి వైస్ చైర్మన్ పదవి వస్తుందని సిరిసిల్ల పట్టణ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు మరి సిరిసిల్లలో సిరిసిల్లలో రాంబాబు గెలుపుతో టిఆర్ఎస్ సునామి మొదలైన తరుణంలో టిఆర్ఎస్ నాయకత్వం మరి వైస్ చైర్మన్ పదవి కట్ట పెడుతుందో లేదో వేచి చూడాల్సిందే.



# చొప్పదండిలో కాంగ్రెస్ విజయ ఢంకా

- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యూహం
- చొప్పదండి మున్సిపాలిటీ ‘హస్త’ గతం



**చొప్పదండి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 14 వార్డులకు గాను 10 వార్డులలో విజయ ఢంకా మోగించింది. కాంగ్రెస్ తో హోరాహోరీ పోరాడిన బిజెపి 3 స్థానాలతో, ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన బిఆర్ఎస్ 1 స్థానంతో సరిపెట్టుకొన్నాయి. గెలుపొందిన 14 మంది కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి. వడ్లూరి సరిత (కాంగ్రెస్), కొట్టే సునీత (కాంగ్రెస్), చిల్ల అర్చన (బిజెపి), కనుమల రాజశేఖర్ (కాంగ్రెస్), వడ్లూరు అనూష (కాంగ్రెస్), ఒలుగొత్తుల సురేష్(కాంగ్రెస్), కొత్త సుమలత( బిఆర్ఎస్), రాజన్నల రాజు (బిజెపి), గుర్రం రాజేందర్ రెడ్డి( కాంగ్రెస్), పిట్టల వెంకటేష్ (కాంగ్రెస్) ,ముద్దం రాజేశ్వరి (కాంగ్రెస్) ,జిట్టా మంగ( బిజెపి), పెరుమాండ్ల మానస (కాంగ్రెస్). జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ ఎన్నిక ఎమ్మెల్యేకు ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థులను వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారు. అసంతృప్తులను బుజ్జగిస్తూ, ప్రచారంలో ఆయా వార్డు ప్రజలకు తమ ప్రభుత్వమే కనుక సమస్యలు పరిష్కరిస్తారన్న విశ్వాసం కల్పించారు. నియోజకవర్గంలోనే ఏకైక మున్సిపాలిటీ అయిన చొప్పదండిని కాంగ్రెస్ కైవసం చేసుకోవడంలో సక్సెస్ అయ్యారు. కాగా కొత్త మున్సిపల్ పాలకవర్గం ఈ నెల 16న కొలువుదీరనుంది. మున్సిపల్ చైర్ పర్సన్‌గా 1 వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి సరిత, 5 వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష పేర్లు వినిపిస్తుండగా, వైస్ చైర్ పర్సన్‌గా గుర్రం సుజిత్ రెడ్డి (10 వ వార్డు కౌన్సిలర్) ,పెరుమాండ్ల మానస (14వార్డు కౌన్సిలర్) పేర్లు చర్చించుకుంటున్నారు.

# గోడిసెలపేటలో ఉచిత వైద్య శిబిరానికి బారీ స్పందన

## గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్




**ఎండపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
మండలంలోని గోడిసెలపేట గ్రామ పంచాయతీ ఆవరణలో పద్మపాణి సోసైటీ,కరీంనగర్ వారి ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుండి భారీగా స్పందన లభించింది,గ్రామంలోని 100 మందికి పైగా ప్రజలకు రక్త పరీక్షలు చేసి మందులు ఇప్పించారు.ఈ కార్మక్రమంలో అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లవకుమార్,ఎంఎల్ హెచ్ పి గణేష్,సూపర్వైజర్ మనోరమ, ఏఎన్ఎం వినోదాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎండీ హఫీజ్,ఉపాధి హామీ సహాయకులు గజ్జెల రాజేష్, ఆశా వర్కర్లు సరళ మమత, పద్మ పాణి సూపర్వైజర్ నక్క సుదర్శన్,లింక్ వర్కర్ జి పద్మ, పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు నల్ల నాగుల ఈశ్వరమ్మ మరణం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మా పూర్‌కు చెందిన శతాధిక వృద్ధురాలు నల్ల నాగుల ఈశ్వరమ్మ 104 సాయంత్రం ఏడు గంటలకు మృతి చెందినట్లు బంధువులు తెలి పారు. ఈశ్వరమ్మకు ఏడుగురు కూతుర్లు, ఏకైక కుమారుడు మనుమలు మనమరాలు 50 మంది వరకు ఉంటారని గ్రామస్తులు తెలిపారు. ఆమె మరణంతో గ్రామ సర్పంచ్ అందే సుభాష్ ,ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ,గోడ సంఘం అధ్యక్షులు కొండ శ్రీనివాస్,,బుర్ర ఉపేందర్ ,మాజీ ఎంపిటిసి వరదబాబు ,విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కాంభోజ రమేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించేందుకు సీసీ కెమెర

## సర్పంచ్. బంగారు రమేష్

**కాల్వశ్రీరాంపూర్ , ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండ కేంద్రంలోని.మల్లయ్య కుంట కట్ట వద్ద ..గ్రామ పాలకవర్గం సమక్షంలో. సర్పంచ్ బంగారు రమేష్ .సీసీ కెమెరాను. శుక్రవారం రోజున అమర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ దేవాలయాలలను కాపాడుకొనుటకు. యువత బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా అరికట్టేందుకు. పాలకవర్గం ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. ఎవరైనా అపరిశుద్ధ్య కార్యక్రమాలు చేపడితే. వారిపై 3 వేలరూపాయలు జరిమానా విధించనున్నట్లు .ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. సోన్నాయి టెంక శివరామకృష్ణ. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఉప సర్పంచ్ గోలి సుధాకర్ .ఇప్పలపల్లి మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి సాగర్ .తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్‌లో గెలుపొందిన అభ్యర్థులు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి నుండి 30, కాంగ్రెస్ నుండి–14 మంది, బిఆర్ఎస్ నుండి–9మంది, ఎం ఐ ఎం నుండి ముగ్గురు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి ఇద్దరు, ఇండిపెండెంట్లు 8 మంది గెలిచారు.

| | | | |
|---|---|---|---|
| 1) బారి అపర్ణ | బీజేపి | 34) సమీనా పర్వీన్ | ఇండిపెండెంట్ |
| 2) కొలగాని శ్రీనివాస్ | బీజేపి | 35) సాధవేణి సుజాత | బీజేపి |
| 3) సాధినేని లావణ్య | బీజేపి | 36) తోట అనిల్ | బీజేపి |
| 4) బూపతి రవీంధర్ | బీజేపి | 37) కేవిపిపి చంద్ర | బీజేపి |
| 5) గాదె రూప | బీఆర్ఎస్ | 38) దేవసాని సరస్వతి | బీజేపి |
| 6) మేకల వెంకటేష్ | బీజేపి | 39) మాసం గణేష్ | ఇండిపెండెంట్ |
| 7) ఆకుల నందిని | ఇండిపెండెంట్ | 40) నలువాల పుష్పలత | బీఆర్ఎస్ |
| 8) కాలువ మల్లేషం | బీఆర్ఎస్ | 41) వేసంక రేణుక | బీజేపి |
| 9) పడిశెట్టి వసంతలక్ష్మి | కాంగ్రెస్ | 42) వై. సునీల్ రావు | బీజేపి |
| 10) సౌగాని కొమురయ్య | ఇండిపెండెంట్ | 43) పొన్నం లక్ష్మి గౌడ్ | బీజేపి |
| 11) ఆకుల నర్మధ | కాంగ్రెస్ | 44) చాడగొండ కవిత | కాంగ్రెస్ |
| 12) చొప్పరి జయశ్రీ | బీజేపి | 45) గుగ్గిళ్ల జయశ్రీ | బీఆర్ఎస్ |
| 13) తెల్ల లక్ష్మి | ఇండిపెండెంట్ | 46) మల్లిఖార్జున్ రాజేంధర్ | కాంగ్రెస్ |
| 14) గడ్డి ప్రదీప్ | బీఆర్ఎస్ | 47) గాజ రమా | బీజేపి |
| 15) విప్పల సాయిజ్యోతి | పార్వడ్ బ్లాక్ | 48) కర్ర పద్మ | బీజేపి |
| 16) కాంతాల జగన్ రెడ్డి | కాంగ్రెస్ | 49) ఎన్నం లక్ష్మి ప్రకాష్ | బీజేపి |
| 17) వేముల కవిత | ఇండిపెండెంట్ | 50) బీ.ప్రవీణ్ కుమార్ | బీజేపి |
| 18) వాసాల రమేష్ | బీజేపి | 51) బండారి వేణు | బీజేపి |
| 19) సుధగోని మాధవి | బీఆర్ఎస్ | 52) సరిల్ల రాజకుమారి | కాంగ్రెస్ |
| 20) పర్వతం మల్లేషం | ఇండిపెండెంట్ | 53) కొంపెల్లి స్వేత | బీజేపి |
| 21) వరాల నర్సింగం | కాంగ్రెస్ | 54) గొట్టిముక్కుల ఉమ రాణీ | బీజేపి |
| 22) బండ రమణారెడ్డి | బీజేపి | 55) గుగ్గిళ్లపు మంజూల | బీజేపి |
| 23) గుమ్మడి రాజ్ కుమార్ | కాంగ్రెస్ | 56) తాటి ప్రభావతి | బీజేపి |
| 24) ఓంటెల సత్యనారాయణ | బీజేపి | 57) రమ్య శ్రీ | బీజేపి |
| 25) గంట శ్రీనివాస్ | కాంగ్రెస్ | 58) సర్ధార్ రవీంధర్ సింగ్ | బీఆర్ఎస్. |
| 26) అంజన్ కుమార్ | కాంగ్రెస్ | 59) మహ్మద్ మాజిద్ ఉస్సెన్ | ఇండిపెండెంట్ |
| 27) బోట్ల శ్యామల | ఫార్వర్డ్ బ్లాక్ | 60) నసీమ్ సుల్తానా | ఎంఐఎం |
| 28) నున్నావత్ బాస్కర్ | కాంగ్రెస్ | 61) మహ్మద్ ఆథీఫ్ | ఎంఐఎం. |
| 29) సోమిడి వేణు ప్రసాద్ | బీజేపి | 62) పెద్దపల్లి శ్రీ లేఖ | బీజేపి. |
| 30) కల్లెపల్లి శారధ | కాంగ్రెస్ | 63) దేశ శిల్ప | బీజేపి. |
| 31) ఎస్‌డి ముకద్దర్ ఉస్సెన్ | బీఆర్ఎస్ | 64) శ్రీజా పదాల | కాంగ్రెస్ |
| 32) షేక్ యూసుఫ్ | బీఆర్ఎస్ | 65) మోసిన్ మొహియుద్దీన్ | ఎంఐఎం |
| 33) హీనా అఫ్రీన్ | కాంగ్రెస్ | 66) వంగల పవన్ కుమార్ | బీజేపి |

# మున్నూరు కాపు సామాజిక వర్గానికి హ్యాట్రిక్ చైర్మన్ పీఠం ?

# పుల్కం రాజు వైపే అధిష్టానం మొగ్గు..



**వేములవాడ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** వేములవాడ మున్సిపల్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్‌ను కాంగ్రెస్ పార్టీ దాదాపు సొంతం చేసుకున్న నేపథ్యంలో, చైర్మన్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు పుల్కం రాజుపేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నమ్మకస్తుడిగా పేరున్న పుల్కం రాజుకే పట్టం కట్టేందుకు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 13, బిజెపి 8, బిఆర్ఎస్ 5 స్థానాలను సాధించగా..ఇద్దరు– స్వతంత్రఅభ్యర్థులు విజయం సాధించారు. మేజిక్ ఫిగర్ కోసం ఇద్దరు స్వతంత్రులతో పాటు మరో పార్టీకి చెందిన కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలుస్తోంది. సదరు సభ్యులకు వైస్ చైర్మన్ పదవి ఆఫర్ చేసి, చైర్మన్ స్థానాన్ని పుల్కం రాజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు కూడా పుల్కం రాజుకు అనుకూలంగా మారుతున్నాయి. గతంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్లుగా పనిచేసిన వారు కూడా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం ఇక్కడ విశేషం. ఇప్పుడు పుల్కం రాజు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన అభ్యర్థిత్వం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ పుల్కం రాజు చైర్మన్ బాధ్యతలు చేపడితే, వేములవాడ మున్సిపల్ పీఠాన్ని మున్నూరు కాపు కులస్తులు కైవసం చేసుకోవడం ఇది మూడోసారి అవుతుం దంటూ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. పుల్కం రాజు గతంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు సేవలందించారు. ఆయన సతీమణి కౌన్సిలర్‌గా, ఆయన కోఆప్షన్ సభ్యుడిగా పని చేసిన అనుభవం ఉంది. అసెంబ్లీ ఎన్నికల ముందే ఆది శ్రీనివాస్ సమక్షం లో కాంగ్రెస్‌లో చేరిన ఆయన, పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. మున్నూరు కాపు సామాజిక వర్గంలో మంచి పట్టుండటం, విద్యావంతుడు కావడం, అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిత్వం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యుడిలా మెలిగే పుల్కం రాజుకు బాధ్యతలు అప్పగిస్తే మున్సిపాలిటీలో పాలన సులభం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీ కేడర్ మద్దతు కూడా ఆయనకే ఎక్కువగా ఉండటంతో, త్వరలోనే పుల్కం రాజు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వేములవాడ కాంగ్రెస్ శ్రేణుల్లో ముందే పండుగ వాతావరణం నెలకొంది.

# "జనంబాట" కార్యక్రమంతో సమస్యలు పరిష్కరిస్తా

## ప్రజలకు చేరువవుతున్న సర్పంచ్ మోతే కనకయ్య



**ధర్మారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** "జనంబాట" కార్యక్రమంతో కిలవనపర్తి సర్పంచ్ మోతే కనకయ్య ప్రజలకు చేర–ువవుతున్నారు. మండలంలోని కిలవనపర్తి గ్రామంలో సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో "జనం బాట" కార్యక్రమం నిర్వహించబడుతోంది. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణ పరిష్కారం చూపించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.గ్రామంలోని ప్రతి వాడ,ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభ్యర్థనలు,సమస్యలు, అవసరాలను స్వయంగా తెలుసుకుంటూ సర్పంచ్ మోతే కనకయ్య ముందుకు సాగుతున్నారు.తాగునీరు, రహదారులు,పారిశుద్ధ్యం, పింఛన్లు,ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు "జనం బాట" కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని,ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కూడా సర్పంచ్ తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,తమ సమస్యలను నేరుగా వినిపించే అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాగంటి కుమార్,తాళ్ళపెల్లి భాస్కర్,పాలగాని వనిత –రాజమల్లు,జెంగిలి లక్ష్మణ్, కలవేని లక్ష్మి – రాజేశం అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్‌లో కాంగ్రెస్ ఘన విజయం

**15 వార్డుల్లో 12 కైవసం**

**ప్రత్యర్థులకు పరిమిత విజయాలు**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. మొత్తం 15 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 12 వార్డుల్లో గెలు పొందగా, మిగిలిన మూడు వార్డుల్లో ఒక్కొక్కటి చొప్పున బీఆర్ఎస్, బీజేపీ మరియు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలతో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు కాంగ్రెస్‌కు దాదాపు ఖాయమైంది.

**వార్డువారీగా విజేతలు**

కాంగ్రెస్ తరఫున 1 వార్డ్ ఈర్ల స్వరూప, 2 వార్డ్ గాజుల రాజమల్లు, 4వార్డ్ బిరుదు కృష్ణ, 5. వార్డ్ గరిగే శోభారాణి, 6. వార్డ్ బాకం సాయి కిరణ్, 7 వార్డు వర ప్రదీప్, 8. వార్డ్ చింతల రాజు,9. వార్డ్ టీకే ప్రభాకర్,10 వార్డ్ అంతటి పుష్పలత, 13. వార్డ్ సిద్ధ తిరుపతి, 14.వార్డ్ వేగోళం పద్మ, 15. వార్డ్ గాదాసు మంజుల విజయం సాధించారు. ఇతర పార్టీల నుంచి 3 వార్డ్ కందునూరి సమత (బీజేపీ), 11.వార్డ్ కల్వల శంకరమ్మ (బీఆర్ఎస్), 12వార్డ్ అమీరిశెట్టి శ్రావణి (ఫార్వర్డ్ బ్లాక్) తమ తమ వార్డుల్లో గెలుపొందారు.

**ప్రజాభిమానమే విజయానికి కారణం**

స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి అంశాలపై ప్రజల్లో పెరిగిన నమ్మకమే ఈ విజయానికి కారణమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ప్రత్యర్థి పార్టీలకు పరిమిత ఫలితాలు**

గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రత్యర్థి పార్టీల ప్రభావం గణనీయంగా తగ్గినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా. సుల్తానాబాద్ మున్సిపల్ లో బోనీ కొట్టిన బిజెపి బీఆర్ఎస్ ఒక్కో వార్డుకే పరిమితమవ్వడం పట్టణ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలకు సంకేతంగా పేర్కొంటున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ కూడా ఒక్క వార్డులో విజయంతో తన ఉనికిని చాటుకుంది.




**పాలకవర్గం ఏర్పాటు దిశగా అడుగులు**

కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ లభించడంతో చైర్‌పర్సన్ ఎంపిక ప్రక్రియ సులభంగా పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే పాలకవర్గం ఏర్పాటు చేసి పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.

## ఆర్జీ1లో వృత్తి శిక్షకులకు ఇంటర్వ్యూ



**గోదావరిఖని, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** గోదావరిఖని వారంత సంత వద్ద సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా- 1 అద్వర్యంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి,జీవనోపాధి కోసం నిర్వహించనున్న వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ కోసం శిక్షకులకు ఇంటర్వ్యూ నిర్వహించారు.టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్స్,ఫ్యాషన్ డిజైనింగ్,స్పోకెన్ ఇంగ్లిష్,క్లాత్,జూట్,బంజారా బ్యాగ్ తదితర కోర్సులలో శిక్షణకు 52 మంది ధరఖాస్తు చేసుకోగా 42 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అను గుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి విద్య నేర్చుకొని ప్రావీణ్యం సాధించేలా ముందుకు వస్తున్నారన్నారు. వీరికి వివిధ రంగాలలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తామన్నారు. నిరుద్యోగ యువతులు, మహిళకు శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాది కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యు ఎంపిక కమిటి చైర్మన్ యస్.ఓటు జియం చంద్ర శేఖర్, ఐ.ఇ.డి ఇంజనీర్ రాజన్న,డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు, సేవా కో ఆర్డినేటింగ్ అధికారి హనుమంతరావు,సేవా సెక్రటరి బీనాసింగ్,సేవా జాయింట్ సెక్రటరి రజిత, సెక్రటరి శిరీష,సభ్యులు కళ్యాణి,కవిత,సేవా కో ఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి**



**చొప్పదండి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ (బాలురు)లో శుక్రవారం జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్నందున విద్యార్థులందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని తద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ చేయవచ్చన్నారు.భాషను భయంగా కాకుండా భవిష్యత్తుగా చూడాలనీ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకొని ప్రపంచ వేదికలపై మెరవాలన్నారు. విద్య ,ఉపాధి, శాస్త్ర, సాంకేతిక, అంతర్జాతీయ సంబంధాలలో ఆంగ్ల భాష సేతువుగా నిలుస్తుందనీ,ఉన్నత విద్య ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ,మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఎక్కువ పాఠ్యాంశాలు ఇంగ్లీషులోనే లభిస్తాయని చెప్పారు. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్, హార్వార్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో బోధన ప్రధానంగా ఇంగ్లీషులోనే జరుగుతుందన్నారు.ఈ రోజుల్లో మంచి ఉద్యోగం పొందాలంటే ముఖ్యంగా ఐటీ,కార్పొరేట్, బ్యాంకింగ్,ఎయిర్‌లైన్స్ వంటి రంగాల్లో ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం ఒక అదనపు అర్హతగాఉపయోగపడుతుందన్నారు.ఇంగ్లీషు భాష మన మాతృభాషకు ప్రత్యామ్నాయం కాదని, అది మనకు అదనపు శక్తనీ,మాతృభాష మనకు మూలం అయితే,ఇంగ్లీషు మనకు ప్రపంచానికి వెళ్లే మార్గమన్నారు. కాబట్టి విద్యార్థులు ఇంగ్లీషును భయపడకుండా,ప్రేమతో నేర్చుకుంటే భవిష్యత్తు అవకాశాలు మరింత విస్తరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుధారాణి, శారద ఆంగ్ల భాషలో పలు నాటికలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.

## రంగనాయక సాగర్ 11/6 కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఇల్లంతకుంట మండలం పెద్ద లింగపూర్ గ్రామంలో అంతగిరి రంగనాయక సాగర్ నుండి కాలువ ద్వారా పెద్ద లింగాపూర్, చిన్న లింగాపూర్, బలమల్లు పల్లె, నర్సిములపల్లె, బస్వాపూర్, రామన్న పల్లె, అంకుసపూర్, లక్ష్మీపూర్, పాపయ్యపల్లి, గోపాలరావుపల్లి, తాడూరు వరకు రంగనాయక సాగర్ నుంచి కాలువ మరమ్మతులు పూర్తి చేయాలని పెద్ద లింగాపురం గ్రామంలో దీక్షలో చేపట్టిన సర్పంచులు. ఈ దీక్షలో పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన రైతులు మరియు బలమల్లు పల్లె మాజీ సర్పంచ్ బాబు రెడ్డి,పాపయ్య పల్లె సర్పంచ్ పర్శరములు యాదవ్, ఉపసర్పంచ్ గోగు అనిల్ యాదవ్, వార్డ్ సభ్యులు బొజ్జ దేవరాజు,ఏ రెడ్డి వెంకట్ రెడ్డి,లక్ష్మీపూర్ తిరుపతి రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆంగ్ల భాషా దినోత్సవం



**గంభీరావుపేట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, మరియు నాటక పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ప్రపంచంలో ఆంగ్లభాష అత్యంత ప్రధాన మైనదని, ఏ ఇద్దరి వ్యక్తుల మధ్య అయిన ఆంగ్లభాష ప్రధాన మాధ్యమంగా ఉందని ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎస్. గంగారాం తెలియజేశారు. కార్యక్రమంలో ఆంగ్లభాషోపాధ్యాయులు, కే.రమేశ్, దివ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షులు నరసింహారెడ్డి**



**ధర్మారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 15 సీట్లకు గాను15 సీట్లు గెలిచి ఘన విజయం సాధించింది.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ వార్డుల్లో విజయదుంకా మోగించడంతో ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల పట్ల ఉన్న నమ్మకమే ఈ విజయానికి కారణమని పత్తిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సంబరాలలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు సభ్యులు ఏదుల్ల.అంజయ్య, కర్నే నరేష్, నాయకులు కోయడ లక్ష్మణ్ గౌడ్, జంగం మల్లారెడ్డి, చిలుక ఎల్లయ్య, విజయగిరి లచ్చయ్య, అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఇలాకా

# మంథని మున్సిపాలిటీ హస్తగతం





**11 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం**
**ఒక బిఆర్ఎస్ అభ్యర్థి**
**మరో ఏఐబిఎఫ్ అభ్యర్థి గెలుపు**

**మంథని, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇలాకా మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం అయింది. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులు ఉండగా 11 వార్డులో పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నుంచి కేవలం ఒకే అభ్యర్థి విజయం సాధించగా ఏఐబిఎఫ్ నుంచి మరో అభ్యర్థి విజయం సాధించారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు ఇలాకా మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వశమైంది. శుక్రవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో మంథని మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి. 1 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుర్ర లింగయ్య కు 590 ఓట్లు రాగా ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి గంధం ఆంజనేయులు కు 369 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థికి 221 మెజారిటీతో గెలుపొందారు. 2 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నూకల కమల్ కు 505, బిఆర్ఎస్ ఆరేపల్లి కుమార్ కు 293 ఓట్లు పడ్డాగా 212 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 3 వార్డ్ బిఆర్ఎస్ మాచిడి రాజు గౌడ్ 325, కాంగ్రెస్ శ్రీపతి బానయ్య 282 పూలవగా 43 ఓట్లతో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. 4 వార్డ్ కాంగ్రెస్ మద్దికట్ల స్రవంతి రమేష్ కు 521, టిఆర్ఎస్ బడికల లావణ్య శ్రీనివాస్ కు 357 రాగా 164 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 5 వార్డ్ కాంగ్రెస్ ముస్కుల సహేందర్ రెడ్డి కి 432, బీజేపీ బోయిని నారాయణ కు 379 రాగా 53 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 6 వార్డ్ ఏఐబిఎఫ్ అభ్యర్థి పోతరవేణ శ్రీలత క్రాంతి కుమార్ కు 670, కాంగ్రెస్ పోలు రజిత శివ కుమార్ 196 పోలవగా 474 ఓట్లతో ఏఐబిఎఫ్ అభ్యర్థి గెలుపొందారు. 7వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి జంబోజు శ్రీమతి సమ్మయ్య కు 448, ఇండిపెండెంట్ అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణకు 385 పోలవగా 63 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 8 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి లైసెట్టి రజిత రాజు కు 612, బిఆర్ఎస్ కొత్త పద్మ బాలయ్యకు 250 రాగా 362 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 9వార్డ్ కాంగ్రెస్ మారుపాక నిహారిక నాగరాజు కు 485, బిఆర్ఎస్ దాసరి లక్ష్మి మల్లేష్ కు 158 పోలవగా 327 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 10 వార్డ్ కాంగ్రెస్ పెంటరి రాజేందర్ 558, టిఆర్ఎస్ బండారి సమ్మయ్య 162 పోలవగా 396 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 11 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ కు 573, బిఆర్ఎస్ పుప్పాల తిరుపతి కి 303 పోలవగా 270 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 12 వార్డ్ కాంగ్రెస్ వేముల లక్ష్మి సమ్మయ్య కు 483, బిఆర్ఎస్ పూదరి లావణ్య సాగర్ కు 281 పోలవగా 202 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 13 వార్డ్ కాంగ్రెస్ ఎల్లంకి వంశీధర్ 456, బిఆర్ఎస్ మంథని విజయకుమార్ కు 192 పోలవగా 264 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి



కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి

**గంభీరావుపేట, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన "తల్లిచెట్ట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణలోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్లు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.డాక్టర్. ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పి ఓ. పాక ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్. డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్. కె.వి. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్ జగన్నాథం,భార్గవి, దీపిక,రమ్య రవీందర్,శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు



**చొప్పదండి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ టీ. మనోహర్, తహసిల్దార్ నవీన్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి ,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించి పర్యవేక్షించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు జితేందర్ రెడ్డి, వ్యయ పరిశీలకులు మనోహర్, నోడల్ అధికారి జగదీశ్వర్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఏఈ నరేష్, టి పి ఓ తిరుపతమ్మ, సీనియర్ అకౌంటెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**బుగ్గారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
మండలంలోని బుగ్గారం, గోపులాపూర్, సిరికొండ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 269 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యాధికారి డా. తిరుపతి తెలిపారు. చూపు లోపాలు గుర్తించిన విద్యార్థులకు ఉచితంగా కళ్లజోడు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్న వయస్సులోనే చూపు సమస్యలను గుర్తించి సమయానికి చికిత్స అందించడం ఎంతో అవసరమని, చదువులో ఏకాగ్రత పెరగడానికి స్పష్టమైన చూపు కీలకమని వైద్యులు వివరించారు. రోజుకు ఎక్కువసేపు మొబైల్ ఫోన్లు, టీవీలు ఉపయోగించడం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో డా. వెంకటేష్, డా. ఉమా మహేశ్వరి వైద్య సేవలు అందించారు.వైద్య సిబ్బంది విద్యార్థులకు కంటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఇలాంటి వైద్య శిబిరాలను తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సి.ఆర్.పి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల

## బాలుర జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు






**ముస్తాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సభను ఆకట్టుకున్నారు. తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరించారు. ఈ వేడుకలకు జోనల్ ఆఫీసర్ పి.ప్రత్యూష, ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, డీసీఓ జె.జె. థెరిసా, మండల విద్యాశాఖ అధికారి నిమ్మ రాజిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఇలయ్య, నమాపూర్ టీజీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.కొండల్ రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు ఘనంగా నిర్వహించబడగా, సభ ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

# వేములవాడ మునిసిపల్ కౌన్సిలర్‌లు..

**వేములవాడ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణం లో జరిగిన పురపోరులో, బి.ఆర్.ఎస్., బి.జె.పి., కాంగ్రెస్ పార్టీల నుండి మరి యు స్వతంత్ర గెలిపొందిన, విజేతలు వీరే... 1 వార్డుసంఘ హన్మవ్వ:కాంగ్రెస్, 2వార్డు ఏనుగుజ్యోతిరెడ్డి బి.ఆర్.ఎస్, 3వవార్డు గుడిసె సంతోష కాంగ్రెస్ , 4వ,వార్డు, తోట రాజు కాంగ్రెస్, 5వవార్డు, వాసాల. లావణ్య బి.ఆర్.ఎస్, 6వ,వార్డు, కాసా, విజయమ్మ, కాంగ్రెస్, 7వవార్డు, టైలర్.శ్రీనివాస్, ఇండిపెండెంట్, 8వవార్డు మైలారాం.శ్రీనివాస్: బిజెపి, 9వ వార్డు, రామతీరుతపు .మాధవి బి.ఆర్.ఎస్, 10వవార్డు, సిరిగిరి.సంగీత: కాంగ్రెస్, 11వవార్డు, వెంగల.అనిత బి.ఆర్.ఎస్ , 12వ వార్డు రామతీర్థపు కృష్ణవేణి కాంగ్రెస్, 13వవార్డు, మూడపల్లి నీలమ్మ:కాంగ్రెస్, 14వవార్డు, తుమ్.మధు: కాంగ్రెస్, 15వవార్డు,పుల్కం.రాజు:కాంగ్రెస్, 16వవార్డు, వంగల.శ్రీనివాస్: బీజేపీ, 1 7వ వార్డు, కొండ్లపూ చిన్న ముత్యం: బీజేపీ, 18వ వార్డుకొండా రాజశేఖర్: కాంగ్రెస్,



19వవార్డు, కుమ్మరి.శిరీష. శ్రీనివాస్, ఇండిపెండెంట్, 20వవార్డు, కుమ్మరి.శంకర్:బీజేపీ, 21వవార్డు,నరాల.శేఖర్ బి.ఆర్.ఎస్, 22వవార్డు, ఇప్పపూల.మమత:కాంగ్రెస్, 23వ వార్డు బోనాల.సాగరిక: బీజేపీ, 24వవార్డు, అన్నారం. శ్రీనివాస్: కాంగ్రెస్, 25వవార్డు, కొక్కుల.బాలకృష్ణ, కాంగ్రెస్, 26వవార్డు, మామిండ్ల.అమర్య: బీజేపీ, 27వవార్డు,ేంగుల.రేణుక: బీజేపీ, 28వవార్డు , ప్రతాప.హిమబిందు: బీజేపీ.